# తాడిచెర్లలో తీవ్ర విషాదం

## పెన్ జేరువులో పడి ఇద్దరు బాలురు మృతి



8లో


నేటి దినపత్రిక

# సూర్య

www.suryatelugudaily.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, మహబూబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ

సోమవారం | 12 | ఫిబ్రవరి | 2024 | పేజీలు : 10




## మేడారం మహా జాతరకు

# సర్వం సిద్ధం

ఏర్పాట్ల పరిశీలన

వన దేవతలను దర్శించుకున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

తాడువాయి ఫిబ్రవరి 11 మెజర్ న్యూస్ సూర్య: మేడారం సమ్మక్క సారలమ్మ వన దేవతలను జిల్లా అధికారులతో కలిసి తల్లులను దర్శించుకున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క దర్శించుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మేడారం జాతర కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం భక్తులు పెద్ద ఎత్తున తరలి వెచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు అధికారులు అన్ని విధాలుగా సిద్దంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం మిగతా 2లో..



# ఇక గృహజ్యోతి

## 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం కసరత్తు

### క్షేత్రస్థాయిలో వివరాలు సేకరిస్తున్న విద్యుత్ శాఖ సిబ్బంది



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 11, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ సర్కారు ఆరు గ్యారంటీల్లో మరో రెండు పథకాలను అమలు చేసేందుకు సిద్దమైంది. గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మిగతా 8లో..



## భక్తులతో పులకరించిన

# మేడారం

ములుగు, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 11 (మేజర్ న్యూస్): ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరు గాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు ముందస్తు మొక్కులు చెల్లించేందుకు మొగ్గుచూపుతున్నారు. గత నెల రోజులుగా వారాంతపు సెలవు దినాలతో పాటు ప్రతి బుధ, గురువారాలు పెద్ద సంఖ్యలో భక్తులు మేడారం సమ్మక్క సారలమ్మ తల్లి దర్శనానికి తరలివస్తున్నారు. దీంతో సెలవు దినాల్లో భక్తుల రద్దీ లక్షల్లో ఉండడంతో తల్లుల దర్శనానికి గంటలకు కొద్ది సమయం క్యూ లైన్ లో భక్తులు వేచి ఉండాల్సి వస్తుంది. ఇప్పటివరకు సుమారు 30 లక్షల మంది భక్తులు గత నెల రోజులుగా మిగతా 2లో..

ఇప్పటివరకు 30 లక్షల మంది భక్తులు మొక్కుల చెల్లింపు

జాతరకు ముందే తరలివస్తున్న జనం



# హనుమాన్ నగర్ కాలనీ ముఖద్వారానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 11, మేజర్ న్యూస్: హన్మకొండ 54 వ డివిజన్ లో హనుమాన్ నగర్ కాలనీ ముఖద్వారానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే న్యాయని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరాభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ హనుమాన్ నగర్ అభివృద్ధి పరస్పర సహాయక సహకార పరపతి సంఘం అధ్యక్షులు ఓదెల సంపత్, ప్రధాన కార్యదర్శి కందికొండ రవీందర్, డివిజన్ అధ్యక్షుడు కె. ప్రదీప్ కుమార్, నల్లా సత్యనారాయణ, గుంటీ స్వప్న, నిఖిల్, వరుణ్ గౌడ్, సుమన్, సునీల్, సురేష్, నవీన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు మొక్కలతో కిక్కిరిసిన మేడారం

### భక్తులతో కిటకిటలాడిన గద్దెలు

### తల్లులకు ప్రత్యేక పూజలు



తాడ్వాయి ఫిబ్రవరి 11 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా తాడ్వా యి మండలంలోని సమ్మక్క సారలమ్మను దర్శించుకునేం దుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకు న్నారు. ఆదివారం సెలవు కావడంతో తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలివచ్చారు. అమ్మవార్లకు పసుపు కుంకుమ సీరె,సారె,పూలు పండ్లు సమర్పించి మొక్కలు చెల్లించారు. భక్తులతో అమ్మవారి గద్దెలు కిటకిటలాడా యి. మేడారం పూర్తిగా జన సముద్రంగా మారింది.ప్రైవేటు వాహ నాలలో భక్తులు రాకతో కొత్తూరు, ఊరట్టం,చిలకలగుట్ట ఆర్టీసీ బస్టాండ్ పార్కింగ్ స్థలాలు వాహనాలతో నిండిపోయాయి తాడ్వా యి నుంచి మేడారం ,పస్ర మేడారం భారిగా వాహనాల్లో భక్తులు భారీగా తరలివచ్చారు.విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ శబరిష్ ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకున్నారు.పసర సీఐ శంకర్,ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, ఇతర పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోన్నారు.దింతో ప్రశాంతంగా దర్శనం చేసుకుని తిరిగి ప్రయాణం అయ్యారు.



## మేడారం మహా జాతరకు

# సర్వం సిద్ధం



మొదటి పేజీ తరువాయి..

జాతరకు వచ్చే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తుంది అని ట్రాఫిక్ సమస్య తలెత్త కుండా పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారని ఈ నెల 23 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్, రాష్ట్రపతి వచ్చే అవకాశం ఉందని భక్తులు తల్లులను దర్శించుకోవడానికి క్యు లైన్లు సంఖ్యను పెంచడం జరిగిందని ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని మంత్రి సీతక్క అన్నారు. తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతరకు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడం జరిగిందని ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు సమ్మక్క,సారలమ్మ జాతర జరగనుంది. అయితే ఇప్పటికే భక్తులు పెద్దఎత్తున అమ్మవార్లను దర్శించుకుం టున్నారు. రెండేళ్లకోసారి సమ్మక్క, సారక్కల జాతర నిర్వహిస్తామని తెలంగాణ కుంభమేళామేడారం మహా జాతరకు ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చెయ్యడం జరిగిందని ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతర. అభివృద్ధి పనులను వేగవంతం చేశామ ని అధికారులు జంపన్నవాగు పై స్నాన ఘట్టాలు, క్యూ లైన్లు, తాగునీరు,రోడ్లు, బస్టాండ్ పనులు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి శబరిష్, అడిషనల్ కలెక్టర్ శ్రీజ,డిపిఓ వెంకయ్య, అధికారులు పూజారులు పాల్గొన్నారు.



## భక్తులతో పులకరించిన

# మేడారం



మొదటి పేజీ తరువాయి..

తల్లులను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నట్టు అంచనా వేస్తుండగా, జాతర వరకు ఇంకో తొమ్మిది రోజులు సమయం ఉండగా మరో 30 లక్షల మంది భక్తులు మేడారం సమ్మక్క సారలమ్మ తల్లి దర్శించుకుంటారని అంచనాలతో అధికారులు అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతున్నారు. జాతర సమయంలో కోటి మందికి పైగా భక్తులు వస్తారని అందుకు తగ్గట్టుగానే రాష్ట్ర అధికార యంత్రాంగం ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేస్తుంది. అయితే ఆదివారం మేడారం జాతరకు 6 కిలోమీటర్ల పరిధిలో భక్తజనం సేద తీరడం భక్తుల రద్దీకి అద్దం పడుతుంది. ఏదిఏమైనా ముందస్తు మొక్కులతో మేడారం జంపన్న వాగు ప్రధాన రహదారులని రద్దీగా మారగా పరిసర గ్రామాలు సమీప అడవుల్లో భక్తులు పెద్ద ఎత్తున వంట చేసుకుంటూ సేద తీరడం కనిపించింది

# విద్యార్థులు లక్ష్యం వైపు దూసుకెళ్లాలి

### ఆకలి నుండే సాదించాలనే పట్టుదల పెరుగుతుంది

### తల్లిదండ్రులు గర్వపడేలా ఎదుగాలి

### ఎస్ వి ఎస్ స్ప్రింగ్ ఫైర్ - 24 ముగింపు

### కార్యక్రమంలో సినీ నటుడు రచ్చ రవి

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 11, మేజర్ న్యూస్ : విద్యార్థులు లక్ష్యం వైపు దూసుకెళ్లాలి అని ప్రముఖ సిని నటుడు రచ్చ రవి అన్నారు. ఎస్ వి ఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న స్ప్రింగ్ ఫైర్ 2024 కార్యక్రమ ముగింపు సమావేశనికి రచ్చ రవి హాజరై ప్రసంగిస్తు ఆకలి నుండే సాదించాలనే పట్టుదల పెరుగుతుంది తల్లిదండ్రులు, గ్రామస్తులు






గర్వపడేలా ఎదుగాలి అని సూచించారు. అనంతరం సినిమా డైలాగ్స్, జబర్దస్త్ డైలాగ్స్ తో విద్యార్థులను ఊరుతలుగించారు.ఎస్ వి ఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చెర్మన్ ఎర్రబెల్లి తిరుమల్ రావు మాట్లాడుతు విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాల ద్వారా సాంకేతిక అంశాలపై అవగాహన, మానసిక ఉల్లాసం, నూతనోత్తేజం కలుగుతుందని తెలిపారు. తమ కళాశాల నిర్వహించిన మాక్ టెస్ట్ ద్వారా విద్యార్థులకు పరీక్షలపై అవగాహన పెరుగుతుందని వివరించారు, అనంతరం వివిధ అంశాలపై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి నగదు బహుమతి మరియు జ్ఞాపికలను బహుకరించారు.స్ప్రింగ్ ఫైర్ – 24 లో రెండవ రోజు ప్రధాన ఆకర్షణగా రంగోలి, ఫేస్ పెయింటింగ్, సాండ్ ఆర్ట్, ట్రెజర్ హంట్, టెక్నికల్ క్విజ్ తో విద్యార్థులు అందరిని ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూషన్స్ కో ఫౌండర్ డాక్టర్. సువర్ణ, సిల్క్ స్టోర్క్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ అనుప్, డాక్టర్ హర్షిని, ప్రతిమ హాస్పిటల్ సెక్రటరీ ప్రతీక్, ఇవి. రావు, విద్యాసంస్థల డైరెక్టర్స్, ప్రిన్సిపల్స్, డిన్ లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దు



## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## నెక్కొండ సిఐ చంద్రమోహన్

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): యువత చెడు వ్యసనాల బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నెక్కొండ సిఐ చంద్రమోహన్ అన్నారు. శనివారం రాత్రి జాగృతి పోలీస్ కళా బృందం వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని కోనాపురం గ్రామంలో చదువు, రోడ్డు ప్రమాదాలు, డయల్ 100, బాల్య వివాహాలు, బాలకార్మికులు, సిసి కెమేరాలు, గుట్కా, గంజాయి డ్రగ్స్ వాడకం వల్ల కలిగే ఇబ్బందుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువకులు చెడు వ్యసనాల బారిన పడి వారి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు.అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా వుండాలని 1930 సైబర్ టోల్ ఫ్రీ నంబర్ గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా మేజిక్ షో, ముసలి తల్లి తండ్రులను మంచిగ చూసుకోవాలని తదితర అంశాలపై పాటల ద్వారా మూఢ నమ్మకాల పై నాటికలను ప్రదర్శించి



గ్రామస్థులను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట ఎస్ఐ పస్తం శ్రీనివాస్, పోలీస్ జాగృతి కళాబృందం ఇంచార్జి ఉమెన్ ఏఎస్ఐ నాగమణి, సభ్యులు హెడ్ కానిస్టేబుల్ విలియమ్, వెంకటేశ్వర్లు, పోలీస్ కానిస్టేబుల్ రత్నయ్య హోంగార్డులు శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజు, చిరంజివి, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# సంపద కాదు ముఖ్యం సమాజసేవే లక్ష్యం



## గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్

## కల్లుగీత కార్మికుడు గడ్డం రవి గౌడ్ కు ఆర్థిక చేయూత

## అందరికీ ఆదర్శంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ సేవలు

కేసముద్రం, ఫిబ్రవరి 11, మేజర్ న్యూస్ (సూర్య): సంపద కాదు ముఖ్యం... సమాజసేవే తన లక్ష్యం అని గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ అన్నారు. మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు ఆపద అంటే నేనున్నానంటూ అండగా నిలుస్తున్న సమ్మిగౌడ్ ఫౌండేషన్ సేవలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయి.మానవ సేవే మాధవ సేవ అన్న నానుడికి నిలువెత్తు నిదర్శనంగా సహాయ కార్యక్రమాలను సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కొనసాగిస్తున్నారు. మండలంలోని దన్నసరి గ్రామానికి చెందిన గడ్డం రవికి కొన్ని రోజుల క్రితం కాలు ఆపరేషన్ జరిగిన విషయం తెలుసుకున్న సమ్మె గౌడ్ వెంటనే స్పందించి బాధితుడిని తన ఇంటికి పిలిపించి, సంఘటనకు సంబంధించి న కారణాలను అడిగి తెలుసుకొని, రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందించి,నిమ్స్ హాస్పటల్ లో మంచి మెరుగైన వైద్యం చేపిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ తోటి వారి కష్ట సుఖాలలో పాలు పంచుకొని తమకు తోచిన సహాయ సహకారాలు అందించాలని సమ్మయ్య గౌడ్ కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దామరకొండ ప్రవీణ్, శీలం మునేష్, కొండ సురేష్, రేసు సురేష్, లింగాల ఐలయ్య, మిరియాల సురేష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్సీ మెసెంజర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లండి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ బిక్షపతి

కేసముద్రం ,ఫిబ్రవరి 11, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మండల విద్యా వనరుల కేంద్రం(ఎమ్మార్సీ) కార్యాలయాల్లో పనిచేస్తున్న మెసెంజర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిందిగా కోరుతూ మెసెంజర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు భిక్షపతి ఆదివారం ఖమ్మంలో జరిగిన టీపీటీఎఫ్ రాష్ట్ర ద్వితీయ మహా సభల్లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రదాన కార్యదర్శులు నాగిరెడ్డి, అశోక్ కుమార్ లను కలసి వినతి పత్రం అందజేశారు.ఈ మేరకు రాష్ట్ర భాద్యులు నాగిరెడ్డి, అశోక్ కుమార్ మాట్లాడుతూ.. మెసెంజర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపబ డటానికి కృషి చేస్తామని, వారి సర్వీస్ ను గుర్తించి రెగ్యులరైజ్ చేయుటకు సీఎం కు విన్నవి స్తామని హామీ ఇచ్చారని భిక్షపతి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా భాద్యులు చుంచు శ్రీశైలం, మండల శాఖ భాద్యులు ఎన్. నర్సింహ రాజు, జి. మోహన కృష్ణ,యు. ప్రణయ్ కుమార్, వి.నర్సయ్య పాల్గొన్నారు.

## కన్యకా మాత ఆత్మర్పణ దినోత్సవం



మహాదేవపూర్. ఫిబ్రవరి 11. మేజర్ న్యూస్ సూర్య: వాసవీకన్యకా పరమేశ్వరి మాత ఆత్మర్పణ దినోత్సవాన్ని మహదేవపూర్ లో ఘనంగా నిర్వహించారు. ఆదివారం నాడు మహాదేవపూర్ మండల కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి మాత ఆలయంలో ఆర్య వైశ్య యువజన సంఘం అధ్యక్షుడు చిటికెసీ శ్రీనివాస్ ఆధ్వర్యంలోఆర్య వైశ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.వాసవీ మాత కు పూజారులతో ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు.ఆర్య వైశ్య భక్తులు ప్రత్యేక భక్తి శ్రద్ధలతో లలిత సహస్ర నామవాలి. భజన చేపట్టారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ గుడాల అరుణా శ్రీనివాస్, యువజన సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి. కార్యదర్శి మనోజ్. కోశాధికారి జగదీశ్వర్. సహాయ కార్యదర్శి మహేష్. ఆర్య వైశ్య సంఘు సభ్యులు. వాసవీ మాత భక్తులు తదితరులు పాల్గోన్నారు.

## యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దు

### సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### మొగుళ్ళపల్లి ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్



మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 11 మేజర్ న్యూస్ సూర్య: యువత చెడు వ్యసనాల బారీన పడి తమ జీవితాలను సర్వనాశనం చేసుకోవద్దని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మొగుళ్ళపల్లి మొగుళ్ళపల్లి ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విద్యార్థులు, యువకులు చదువుతోపాటు క్రమశిక్షణగా మెలిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాల న్నారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు, డయల్ 100, బాల్య వివాహాలు, బాలకార్మికులు, సిసి కెమేరాలు, గుట్కా, గంజాయి డ్రగ్స్ వాడకం వల్ల కలిగే ఇబ్బందుల గురించి ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా యువకులు చెడు వ్యసనాల బారీన పడి వారి బాబీ భారత జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా వుండాలని, 1930 సైబర్ టోల్ ఫ్రీ నంబర్ గురించి అవగాహన ఉండాలన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



## పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

ఏటూరునాగారం, ఫిబ్రవరి 11, ( మేజర్ న్యూస్ సూర్య ): ఏటూరునాగారం మండలం లోని బూటారం ఎలిషెట్టిపల్లి గ్రామాల మధ్య వాగు పై ,4 కోట్ల 5 లక్షల రూపాయల నిధులతో హై లెవల్ వంతెన (బ్రిడ్జి) నిర్మాణానికి, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఆదివారం శంకుస్థాపన చేశారు.ఛి ఈ సందర్భంగా, మంత్రి సీతక్క మాట్లాడుతూ వరదల వల్ల జంపన్నవాగు ,పొంగడంతో ఎలిషెట్టిపల్లి , గ్రామానికి రోడ్డు నిర్మాణం సరిగా లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ,4 కోట్ల 5 లక్షల రూపాయలతో నిధులు కేటాయించి, బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేసినట్టుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఎ పిఓ అంకిత్, అదనపు కలెక్టర్ లోకల్ బాడిస్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ రెవిన్యూ డి. వేణు



గోపాల్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ఆన్ లైన్ ప్రక్రియను పరిశీలించిన ఎంపిఓ



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గ్యాస్ ఆన్ లైన్ ప్రక్రియను మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు పరిశీలించారు. ఆదివారం మండలంలోని చెన్నారావుపేట, ఉప్పరపల్లి, కోనాపురం గ్రామాలలో నిర్వహిస్తున్న గ్యాస్ ఆన్ లైన్ ప్రక్రియను పరిశీలించారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో లబ్ధిదారులు ఆరు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. అందులో భాగంగా గ్యాస్ ను వినియోగిస్తున్న వినియోగదారులు గ్యాస్ పథకానికి దరఖాస్తు చేసుకున్నారన్నారు. వినియోగదారులు గ్యాస్ నెంబర్లను సక్రమంగా వేశారా.. లేదా... అని ఇంటింటికి తిరిగి అడిగి తెలుసుకుంటూ తప్పులు దొర్లిన వాటిని ప్రత్యేక యాప్ లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. గ్యాస్ వినియోగదారులు తాము వినియోగిస్తున్న గ్యాస్ కు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని సూచించారు. ఈ ప్రక్రియను గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు రాజేందర్, షకీల్ అహ్మద్, రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.2

## మూగ జీవాలకు వైద్యసేవలు

**సంచార పశు వాహనాల తనిఖీ**

**ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యనిర్వహణాధికారి శివకుమార్**



ఏటూరునాగారం, ఫిబ్రవరి 11, (మేజర్ న్యూస్ సూర్య ): మనుషులకు ప్రమాదం వస్తే డాక్టర్లను సంప్రదిస్తాం, లేదా అత్యవసర పరిస్థితులు వస్తే అంబులెన్స్ కి ఫోన్ చేస్తాం,కానీ మూగ జీవాలకు ఆపద వస్తే 1962 పశు సంచార వాహన సేవలు వినియోగించుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా 108, 102, 1962 కార్యనిర్వహణాధికారి పాటి శివకుమార్ అన్నారు. జిల్లా ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ గోలి చంద్రశేఖర్ తో కలిషి గ్రామంలో గల పశు సంచార వాహనాన్ని ఆదివారం, ఆకస్మికంగా తనిఖీ చేసి పల్లెల్లో, ఆవులు, గేదెలు, ఎడ్లకు ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు స్పందిస్తున్నారా , మూగ జీవాలకు వచ్చే వ్యాధులను గుర్తించి కావాల్సిన చికిత్సను అందిస్తున్నారా, లేదా అని 1962 వెటర్నరీ డాక్టర్ అనూషను, అడిగి తెలుసుకున్నారు. పశువుల్లో వచ్చే వ్యాధులు ,గేదెలు ఆవుల గర్భాశయ వ్యాధులను గుర్తించి, అవి ప్రసవించే సమయాల్లో వాటి గుడ్ల మాయను హాని కలగకుండా తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే పల్లెటూర్లని ప్రజలు పశువులకి ఎలాంటి అత్యవసర గురించి సమాచారం అందించిన వెంటనే తక్షణమే ఘటన స్థలానికి చేరుకొని చికిత్స అందించాలని పలు సూచనలు చేశారు. అలాగే 1962 వాహనంలో కావాల్సిన మందులు,సూదులు ఇతరత పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. అనంతరం సిబ్బంది, వాహనంలో ఉపయోగించే పరికరాల రికార్డులను తనిఖీ చేశారు. జిల్లా ఆపరేషన్ మేనేజర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలోని ప్రతి గ్రామ ప్రజలు ఈ ఉచిత 1962 పశు సంచార వాహన సేవలు వినియోగించుకోవాలని, సమాచారాం అందించిన వెంటనే ఘటన స్థలానికి చేరుకొని కావాల్సిన చికిత్సను అందిస్తారని ప్రజలంతా ఈ ఉచిత సేవాలు వినియోగించుకోవాలని సూచించారు.ఈ తనిఖీలో పారవేట్ ధనుంజయ్, హెల్పర్ శ్యామ్,క్యాప్టెన్ రవితేజ ఉన్నారు.

## కొడిశలకుంట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిని ఎంపిక

**కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, నియోజక వర్గ కో - ఆర్డినేటర్ గొల్లపెల్లి రాజేందర్ గౌడ్**



ములుగు, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 10 (మేజర్ న్యూస్): ములుగు మండల కొడిశలకుంట గ్రామం నందు ములుగు మండల అధ్యక్షులు ఎండి.చాంద్ పాషా అధ్యక్షతన, జిల్లా నాయకులు వంచ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎంపిక కోసం గ్రామస్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కిసాన్ సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ కో - ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్ విచ్చేసి గ్రామస్తులందరి సమక్షంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నిర్ణయంతో కొడిశలకుంట గ్రామ అధ్యక్షుడిగా బానోత్ మోహన్ ని ఎంపిక చేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బానోత్ సురేష్, బాలాజీ, రాజు, జోధ్యా, సుమన్, నరసింహ, విజేందర్, సంతోష్, మద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, యాకూబ్, తిరుపతిరెడ్డి, యాకూబ్ రెడ్డి, ప్రతాప్, రవి తదితర నాయకులు పాల్గొన్నారు.

## గురువు కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం




కేసముద్రం, ఫిబ్రవరి 11, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కల్వాల గ్రామంలో ఉన్న నవ జ్యోతి పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎల్ల గౌడ్-రేణుక దంపతుల కుమార్తె రమ్య వివాహానికి పూర్వ విద్యార్థులు రూ. 155000 ఆర్థిక సహాయం అందించారు.చందా గోపి ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులందరికీ సమాచారం అందించి వివాహ కార్యక్రమానికి హాజరయ్యే విధంగా చూశారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో పరిపాటి సురేందర్ రెడ్డి, పెరటి జైపాల్ రెడ్డి,గంట సోమిరెడ్డి,వేముల రాజేష్ గౌడ్, కూన ఓంకార్, ఆకుల మహేష్, ఎర్రం శెట్టి వెంకన్న, సామల దిలీప్, అనుమాండ్ల వినోద, యల్ల శీను, బొబ్బ పవన్, చింతనూరు వెంకన్న, చిలుకూరి రాజు, బేతు విజయ్, ఏదునూరి నవీన్, ఎర్రం శెట్టి మాధవి, గంధం సునీత, గంట మాధవి, చీకటి నవీన్, వేముల రాజు,బోగోజు వేణుగోపాల్, మార్గం విష్ణు, కందిపాటి శిరీష, మూరగుండ్ల వెన్నెల, గంటా మహేందర్ రెడ్డి, బోడకుంట్ల వేణు, గుండు సంధ్య, చీకటి నిర్మల, కందుకూరి స్వరూప, కందుకూరి జితేందర్, పరిపాటి మనోహరి, ఆలకుంట్ల రమేష్, వేముల విష్ణు, సింగని రాజు, పోలేటి దినేష్, పిన్ని రాము, కొండ్రెడ్డి యాకూబ్ రెడ్డి, వల్లాల సునీల్ , చీకటి ప్రవీణ్, చీకటి అశోక్, గుండు రాజు, బొగ్గుల కిరణ్, కంకటి సులోచన, ఈసంపల్లి భార్గవి, కొమ్మాల మధు,గంట నవత, కందిపాటి నాగరాజు, ఇసంపల్లి ఉదయ్, ఆలకుంట్ల వీరస్వామి, మండ రాజు, భైరబోయిన మాధవి, పూజారి యాకయ్య తదితరులున్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే బంజారలకు గుర్తింపు

**- ఫిబ్రవరి 15 ఐచ్చిక సెలవు దినం ప్రకటన హర్షనీయం**

**- ఏళ్లు గడచినా పట్టించుకోని గత పాలకులు**

**- కాంగ్రెస్ లంబాడ నాయకుడు విజయ్**



మరిపెడ,ఫిబ్రవరి 11,మేజర్ న్యూస్(సూర్య):ఎన్నో ఏళ్లుగా తమ ఆరాధ్య దైవం, బంజారుల జాగృతానికి, వారిహక్కుల సాధనకు పోరాటం చేసిన సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరినా గత పాలకులు పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ చొరవ,రాష్ట్ర వ్యాప్త కాంగ్రెస్ బంజార నాయకుల విజ్ఞప్తి మేరకు ఫిబ్రవరి 15వ తేదీన సేవాలల్ జయంతిని అధికారికంగా గుర్తించటం హర్షనీయమని డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండల నాయకుడు విజయ్ నాయక్ అన్నారు. సేవాలాల్ జయంతి నిర్వహణపై ప్రభుత్వం అధికారికంగా ప్రకటన చేయటంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ



మండల కేంద్రంలోని ఆర్అండ్బీ అతిథి గృహం ఎదుట మరిపెడ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ ల చిత్ర పటాలకు బంజార నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు.అనంతరం కాంగ్రెస్ బంజార నాయకుడు విజయ్ నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉన్న నాయకుల చుట్టు బంజారులం ఎన్నో ఏళ్ల తరబడి వినతి పత్రాలు పట్టుకుని తిరిగినా తమ జాతి దైవమైన సేవలాల్ మహరాజ్ ను గుర్తించలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన రెండు నెలల్లోనే ఫిబ్రవరి 15వ తేదీన ఐచ్చిక సెలవు దినంగా ప్రకటించి సేవాలల్ మహరాజ్ జయంతి నిర్వహించటం హర్షనీయమన్నారు. సంత్ సేవాలాల్ లంబాడీల హక్కుల సాధనకు పోరాడిన యోధుడని,నిజాం కాలంలో అణచివేతకు, వెనుకబాటు తనానికి గురైన తమ జాతిని వెలుగులోకి తెచ్చి వారికి స్వాతంత్రం ఇప్పించిన గొప్ప దార్శనికుడు సేవాలాల్ మహరాజ్ అని కొనియాడారు.తమ జాతి బాగు కోసం అహర్నిషలు పాటు పడిని సేవాలాల్ తమ దైవం జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అందుకు చొరవ చూపిన మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ లకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.అదే విధంగా జయంతి రోజున బంజార భవన్ లో సేవాలాల్ విగ్రహ ఏర్పాటు, ట్యాంక్ బండ్ పై విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తామనటం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మరిపెడ మండల లంబాడ నాయకులు దస్రు నాయక్, అజ్మీర శ్రీను నాయక్, నెహ్రూ నాయక్, శీను నాయక్, విజయ్ నాయక్, నరేష్ నాయక్, మహేష్ నాయక్, సురేష్ నాయక్, పాపులాల్ నాయక్, రవీందర్ నాయక్, వీరన్న నాయక్, ప్రసాద్ నాయక్, వెంకన్న నాయక్, రమేష్ నాయక్, గణేష్ నాయక్, జితేందర్, జిల్లా మైనార్టీ నాయకుడు అఫ్సర్,గుండగాని వేణు బోర గంగయ్య, కాంగ్రెస్ వీరారం నాయకుడు బుర్ర నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): నూతన వధూవరులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు. మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బండారి చందర్-సవిత దంపతుల కుమార్తె హిమబిందు-కార్తీక్ ల వివాహం ఆదివారం జరిగింది. ఈ వివాహ వేడుకలో ఆయన పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట కాంగ్రెస్ నియోజకవర్గ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): స్నేహ పరపతి సంఘం సభ్యుడు మండలంలోని పాత ముగ్ధుంపురం గ్రామానికి చెందిన విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ ఆకుల రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా అతని కుటుంబ సభ్యులకు సంఘం నుండి రూ. 10 వేలు ఆర్థిక సహాయంగా ఆదివారం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్నేహ పరపతి సంఘం బాధ్యులు వనపర్తి నరసయ్య, బుడిగె కుమారస్వామి, ఈగ సత్యనారాయణ, కొండపర్తి కృష్ణమోహన్, గట్ల రవీందర్, బండారి బిక్షపతి, దొనికల భద్రయ్య, బొనగాల రమేష్, ఆకుల అశోక్, శెంకేశి రంజిత్, పిట్టల కుమారస్వామి, కలవచర్ల నరేందర్, నను మాస వీరభద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారిని ఆశీర్వదించిన అరూరి

పర్వతగిరి, ఫిబ్రవరి 11, సూర్య న్యూస్: పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ లో జరిగిన కొంకపాక గ్రామానికి చెందిన బండారి హరీష్ - సుప్రజల కుమారుడు సి ఏ రాజు అల్లుడు అన్విరాం మొదటి పుట్టిన రోజు వేడుకకు బి అర్ ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట నియోజకవర్గ మాజి శాసనసభ్యులు అరూరి రమేష్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన టిఆర్ఎస్ నాయకులు




పర్వతగిరి, ఫిబ్రవరి 11 ,సూర్య న్యూస్: మండలంలోని దౌలత్ నగర్ నివాసి కార్తీక్ వివాహమహోత్సవం లో మాజీ సర్పంచ్ కొల్లూరి వెంకటేశ్వర్లు జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ సర్వర్ , గ్రామస్తులు కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



పర్వతగిరి ఫిబ్రవరి 11 , సూర్య న్యూస్: పర్వతగిరి మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004-2005 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం మండల పరిధిలోని పర్వతగిరి జెడ్పీఎస్ఎస్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2004-05 విద్య సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న పూర్వ విద్యార్థులు అపూర్వ కలయికను నిర్వహించి వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు ప్రస్తుతం ఎక్కడెక్కడో ఉన్న ఉన్నత స్థాయిలో స్థిరపడ్డ వారందరి వారి హోదాలను మరిచి ఒకరినొకరు కలుసుకొని వారి వారి కుటుంబ పరిస్థితులు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజుల్లో గత స్మృతులను నెమర వేసుకున్నారు పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు చాలా సంవత్సరాల తర్వాత ఈ పాఠశాలలో తమ విద్యార్థులను తోటి ఉపాధ్యాయులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఉపాధ్యాయులు తెలియజేశారు. స్కూలుకు అవసరమున్న ఒక్క బ్యాటరీ మరియు చార్జర్ స్కూలుకు డొనేషన్ చేయడం జరిగింది.అనంతరం ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపకం అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్య నేర్పిన ఉపాధ్యాయులు రామ్ బ్రహ్మాచారి, పాక రమేష్, ఉషశ్రీ, సునీత, విద్యాసాగర్, సారంగపాణి, శేఖర్, భాస్కర్, అటెండర్లు కొమురయ్య, మల్లయ్య, రాజు మరియు పూర్వ విద్యార్థులు అందరూ పాల్గొనడం జరిగింది.

## చేతి పంపును సద్వినియోగం చేసుకోవాలి

### చీర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బత్తిని అశోక్ గౌడ్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గ్రామస్తులు చేతి పంపును సద్వినియోగం చేసుకోవాలని చీర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బత్తిని అశోక్ గౌడ్ అన్నారు. మండలంలోని ఎల్లయ్యగూడెం గ్రామంలో హైదరాబాద్ కు చెందిన చీర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోర్ ను ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చడానికి బోరు వేయడం జరిగిందన్నారు. ఈ బోరును గ్రామస్తులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాజేష్, ఆకుల అశోక్, శ్రీకాంత్, శివ, మాజీ సర్పంచ్ మంద జయ జనార్ధన్, మాజీ ఉప సర్పంచ్ కందికొండ విజయ్ కుమార్, సతీష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాల సంస్కార్‌తో విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపు



పర్వతగిరి, ఫిబ్రవరి 11, సూర్య న్యూస్: పర్వతగిరి మండల శ్రీ రామ కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాల సంస్కార్ తో విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందితాయని రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు చింతపట్ల సురేందర్ తెలిపారు. చదువుతోపాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని అన్నారు. ప్రతి ఆదివారం ఉదయం 7 గంటల నుండి 12 గంటల వరకు బాల సంస్కార్ ప్రోగ్రామ్ ను నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం కోఆర్డినేటర్ జంగ ప్రసాద్ తెలిపారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కంటెం సంతోష్ విద్యార్థులకు స్వామి వివేకానంద, తన యొక్క అనుభవాన్ని తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పర్వతగిరి చిదురాల వేణుగోపాల్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో రామ కృష్ణ సేవా సమితి బాధ్యులు టీచర్ రమేష వివేక్ రణధీర్ పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు ప్రారంభం




### పంచాయతీ రాజ్, స్త్రీ,శిశు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాటి,ఐటీడీఏ పీవో అంకిత్

ఏటూరునాగారం, ఫిబ్రవరి 11,(మేజర్ న్యూస్ సూర్య): ఏటూరునాగారం అకులవారీ ఘనపురం లోని గిరిజన భవన్ లో, ఐటీడీఏ ఏటూరునాగారం అధ్వర్యంలో జరుగుతున్న, 6వ తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్ పోటీలకు, ముఖ్య అతిథిగా అంకిత్ ఐఏఎస్ పాల్గొని, దీపారాధన చేసి ప్రారం





భించడం జరిగింది.పీవో అంకిత్ మాట్లాడుతూ, గిరిజన,విద్యార్థులు చదువు తో పాటు అన్ని రంగాల్లో ముందు వుండాలి అని గిరిజన విద్యార్థుల భవిష్యత్తు కోసం ఐటీడీఏ, తరుపున అన్నిరకాల సహకారం వుంటుంది అని తెలిపారు.అలాగే కరాటే పోటీలకు వస్తున్న, 600 మంది విద్యార్థినీ, విద్యార్థులకు 40 మంది కోచ్ లకు, భోజన సదుపాయంతో పాటు వసతి ఏర్పాట్లను, కావాల్సిన బహుమతుల ను కూడా ఐటీడీఏ, తరుపున అంకిత్ ఐఏఎస్ ఏర్పాట్లు చేయడం జరిగింది.అలాగే ఈ నెల 14 వతారీకు న ,బుదవారం రోజు జకారం గట్టమ్మ, గుడి వద్ద జరిగే ఎదురు పిల్ల పండుగకు ఐటీడీఏ, ప్రాజెక్ట్ అధికారి అంకిత్ ఐఏఎస్ ను , నాయకపొడ్ గట్టమ్మ దేవత పూజారులు ఆహ్వానించడం జరిగింది.

# మిత్రమా మేమున్నాం...

### అందరికి ఆదర్శంగా నిలుస్తున్న మునిగలవీడు జెడ్పిఎస్ఎస్ హై స్కూల్ 2009, 2010 మిత్రులు



మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి11,మేజర్ న్యూస్ (సూర్య): జనవరి 26వ తారీకున మిత్రుడు సింగారం గ్రామ నివాసి చేరుకు సురేష్ ట్రాక్టర్ ప్రమాదంలో చనిపోయారు.అట్టి విషయాన్ని తెలుసుకున్న తోటి విద్యార్థులు వారి కుటుంబ ఆర్థిక ఇబ్బంది పరిస్థితిలు చూసి చలించిన మిత్రులు తల ఒక చేయి వేసి ఆదివారం నాడు 70,000 రూ/- ఆర్థిక సహాయాన్ని అందించారు.ఆ కుటుంబానికి మేము అండగా నిలుస్తామని మనోధైర్యాని ఇచ్చారు. తరగతి మిత్రులు మాట్లాడుతూ ఇంతకు ముందు కూడా సరిత అనే మిత్రులురాలుకి 40,000/- అర్థిక సహాయం చేశామని,మరొక మిత్రుడు మురళి కృష్ణ ఫ్యామిలీ కి 15,116/- అలాగే తాము చదువుకున్న స్కూల్ కి 15,000 రూపాయలతో తరగతి గదులకి ఫ్యాన్లు బహుకరణ చేశామని అన్నారు.మును ముందు కూడా ఇలాంటి కరక్యక్రమాలు కొనసాగిస్తామని



స్నేహితులకు ఏ ఆపదలో ఉన్న మేము ముందుంటామన్నారు.ఈ కార్యక్రమం లో జడ్పీఎస్ఎస్ మునిగలవీడు హై స్కూల్ 2009-2010 విద్యార్థులు పాల్గొన్నారు.





## ఏజెన్సీ గీత కార్మికులకు

# గుర్తింపు కార్డులు ఇవ్వాలి



### సినీ నటుడు సుమన్ తల్వార్

నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): ఏజెన్సీ ప్రాంతంలో 50 ఏళ్లుగా తాటి చెట్లు ఎక్కి జీవిస్తున్న గీత కార్మికులకు అబ్కారి శాఖ గుర్తింపు కార్డులు ఇవ్వాలని సినీ నటుడు సుమన్ తల్వార్ అన్నారు. నర్సంపేట మండలం సర్వాపురం, ద్వారక పేట గౌడ సంఘాల ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ ఆలయంలో కంఠ మహేశ్వరుని ఉత్సవాలను సుమన్ తల్వార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గౌడ వృత్తిని నిర్వీర్యం చేసేందుకు ఇతర కులస్థులు తాటి చెట్లు ఎ.క్కుతున్నారన్నారు. ఎన్నో ఏళ్లుగా గీత కార్మికులకు గుర్తింపు కార్డులు లేక పోవడంతో ప్రభుత్వం నుండి రావాల్సిన ఆర్థిక సహాయం, ఎక్స్ గ్రేషియా, సంక్షేమ పథకాలు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గీత కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉండాలని సూచించారు. రాజ్యాంగం ద్వారా లభించాల్సిన విద్య, వైద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు దక్కాలంటే రాజకీయాలకు అతీతంగా రాష్ట్రం లోని అన్ని గౌడ సంఘాలు ఐక్య పోరాటాలు చేయాలన్నారు.మూడు రోజుల పాటు నిర్వహించే రేణుక, ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు మన సంస్క ృతి కి అద్దం పడతాయాని సుమన్ తల్వార్ తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సుమన్ తల్వార్ ను పూల బొకే, షాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు శీలం వీరన్న గౌడ్, రాష్ట్రప్రచారం కార్యదర్శి గోడిశాల సదా నందం గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, మచ్చిక రాజు గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జూలూరి హరి ప్రసాద్ గౌడ్,కల్లెపు వెంకట్ గౌడ్, కొండి రాము గౌడ్, గంధసిరి సాంబ్రాజ్యం గౌడ్, వెంకట్ గౌడ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా అనాధ వృద్ధ శరణాలయంలో ఏల సుందర్ జన్మదినోత్సవ వేడుకలు



దేవరుప్పుల ఫిబ్రవరి 11 (మేజర్ న్యూస్ సూర్య): బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ప్రముఖ రియల్ఎస్టేట్ వ్యాపారవేత్త సామాజిక సేవకులు ఏల సుందర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మండలం లోని సీతారాంపురం ప్రేమాసదన్ అనాధ వృద్ధ శరణాలయంలో అనాధ వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి వృద్ధులకు తినిపించి ఘనంగా జన్మదినోత్సవ వేడుకలను నిర్వహించారు. మండలంలోని పలువురు ప్రత్యక్షంగా కలిసి, మరికొందరు చరవాణిలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆశ్రమంలోని వృద్ధులకు నిత్యవసర సరుకులు అందజే శారు. ఈ సందర్భంగా ఏల సుందర్ మాట్లాడుతూ అనాధ వృద్ధుల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం వారి ఆశీర్వాదం తీసుకో వడం చాలా సంతోషంగా ఉందని అనాధకు సహాయం చేయడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా ముందుకు రావాలని అన్నారు. ఆశ్రమంలోని బీపి వ్యాధి ఉన్న వృద్ధులకు తమ స్వంత మెడికల్ షాప్ నుండి ఉచితంగా ప్రతి నెల తన స్వంత ఖర్చులతో మందులు పంపిణీ చేస్తానని తెలుపుగా వృద్ధులు సంతోషంతో మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో వారి సతీమణి ఏల మంజులత, నీరటి కుమార్, పాత్రికేయులు భాషిపాక ఎల్లేష్, యువజన నాయకులు ఉప్పుల సామ్రాట్, జోగు ప్రదీప్, ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ఎల్ భాస్కర్ బదిలీ



భీమదేవరపల్లి ఫిబ్రవరి 10 ( సూర్య మేజర్ న్యూస్): గత నాలుగు సంవత్సరాల ఆరు నెలలు మండలంలో పని చేసిన ఎంపీడీవో ఎల్ .భాస్కర్ భూపాలపల్లి జయశంకర్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఆదివారం రాష్ట్రంలో రానున్న ఎన్నికల ప్రక్రియలో భాగంగా జరిగిన భారీ ఎంపీడీవోల బదిలీల్లో మండల ఎంపీడీవో ఎల్ .భాస్కర్ భూపాల్ పల్లి జిల్లాకు బదిలీ అయ్యారు. గత కొన్ని సంవత్సరాలుగా మండలంలో ప్రతి అధికారులతో, పాటు రాజకీయ నాయకులతో, ప్రజలతో మమేకమై మండల అభివృద్ధికి సేవ చేశారని ప్రజలంటున్నారు.

## ఎంఆర్పీఎస్ అనుబంధ సంఘాల

### జాతీయ కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయండి

### ఎంఆర్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ



పరకాల, ఫిబ్రవరి 11, సూర్య న్యూస్ : ఈనెల 13న ఎంఆర్పీఎస్ అన్ని అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఏకు శంకర్ మాదిగ మాట్లాడుతూ ఈనెల 13న హైదరాబాద్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించే జాతీయ కార్యవర్గ సమావేశా నికి ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, ఎంఆర్పీఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ, ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగలు పాల్గొంటారని చెప్పారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కేరళ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, చత్తీఘడ్ వివిధ రాష్ట్రాల అగ్ర నాయకులు పాల్గొంటారని చెప్పారు. మంద కృష్ణ మాదిగ 29 సంవత్సరాలుగా మాదిగల కల సహకారం చేయడం కోసం నిన్నటి వరకు ఢిల్లీ సుప్రీం కోర్టులో ఎస్సీ వర్గీకరణ పట్ల జరిగిన వాదనలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ప్రతి ఒక్కరు గమనిస్తూనే ఉన్నారని చెప్పారు. ఎంఆర్పీఎస్ అనుబంధ సంఘాల నాయ కులు, కార్యకర్తలు, మాదిగ మేధావులు పాల్గొని సభ ను విజయవంతం చేయాలని ఏకు శంకర్ మాదిగ పిలుపు నిచ్చారు.

## నిరుపేద కుటుంబానికి తరాల అర్చన, వీరేష్ యాదవ్ దంపతుల చేయూత

### 50 కిలోల బియ్యం అందజేత



కేసముద్రం, ఫిబ్రవరి 11, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని సంతోష్ నగర్ కాలనీ కి చెందిన ఉప్పలయ్య కూతురు కళ్యాణి అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తరాల అర్చన వీరేష్ యాదవ్ ఆదివారం కళ్యాణని పరామర్శించి తమ వంతు సహాయంగా 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా తరాల అర్చన విదేశీ యాదవ్ మాట్లాడుతూ... అనారోగ్యంతో బాధపడుతున్న కళ్యాణి ని చూస్తే తమ మనసు కలచి వేసిందని,భవిష్యత్తులో సైతం కళ్యాణి కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ మహిళా అధ్యక్షురాలు ప్రభు రాణి తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య



నర్మెట, ఫిబ్రవరి ,11: మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మండల కేంద్రంలో మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. నర్మెట మండల కేంద్రం చెందిన ముక్కెర బాలరాజు 38 ఆదివారం మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం నర్మెట్ట గ్రామానికి చెందిన ముక్కెర బాలరాజు తండ్రి మల్లయ్య, వయసు: 38 సంలు మద్యానికి బానిసై గత కొద్దిరోజుల నుండి అధికంగా మద్యం సేవిస్తున్నాడని, అతని భార్య ఎన్నిసార్లు తాగవద్దని మందలించినా కూడా వినకుండా తాగేవాడు, అతని భార్య మందలించినప్పుడల్లా చచ్చిపోతాను అని గోడవపడేవాడు. కొద్ది రోజుల నుండి బాలరాజు అధికంగా మద్యం సేవించడం వలన అతని ఆరోగ్యం సరిగ్గా లేకపోవడంతో డాక్టర్ వద్దకు తీసుకువెళ్లి చూపించగ డాక్టర్లు తాగద్దని సూచించినారు. శనివారం సాయంత్రం కూడా బాలరాజు బాగా మద్యం తాగి ఇంటికి రాగా ఎందుకు అంతలా తాగినావని అతని భార్య మందలించగా మనస్థాపనతో వ్యవసాయ భూమి వద్దకు వెళ్ళి అక్కడ ఉన్న పశువుల కొట్టంలో ఉరి వేసుకొని మృతి చెందాడని పోలీసులు తెలిపారు.. మృతుడికి ఇద్దరు కూతుర్లు కలరు. మృతుడి భార్య భాగ్య ఇచ్చిన ఫిర్యాదు మెరకు నర్మెట్ట ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఇక గృహజ్యోతి

అందించడంపై కసరత్తు చేస్తోంది. ఇటీవల నిర్వహించిన గృహజ్యోతి ప్రజా పాలనలో వచ్చిన గృహజ్యోతి దరఖాస్తుల వివరాలను విద్యుత్ పంపిణీ సంస్థల ఈబీఎస్ సర్వర్‌కు బదలాయించారు. మరో వైపు ఉత్తర విద్యుత్ పంపిణీ కార్పొరేషన్ లిమిటెడ్ అధికారులు కరెంటు బిల్లు రిడింగ్ తీసే సమయంలో వినియోగదారుల రేషన్, ఆధార్ , మొబైల్ నెంబర్ల సమాచారం సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. అలాగే రూ. 500లకు వంట గ్యాస్ సిలిండర్ అందించేందుకు అవసరమైన వివరాలను కూడా సేకరి స్తోంది. ఈ రెండు పథకాల అమలుకు రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.గ్యారంటీల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం గతేడాది డిసెంబర్ 28 నుంచి జనవరి వరకు ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి అభయ హస్తం దరఖాస్తులు స్వీకరించిన విషయం తెలిసిందే.అనంతరం దరఖాస్తులను అన్లైన్‌లో నమోదు చేశారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తుండగా, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ , రూ. 500 లకు వంట గ్యాస్ అందచేత హామీలను అమలు చేయాలని తెలంగాణ మంత్రి వర్గం తీర్మానించిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంబంధిత శాఖల అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. ప్రజా పాలన లో వచ్చిన దరఖాస్తుల డాటావెరిఫికేషన్‌ను విద్యుత్ శాఖ అధికారులు ప్రారంభించారు.

### 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు...

200 యూనిట్ల విద్యుత్, రూ. 500 కు గ్యాస్ సిలిండర్ అందజేతకు రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోవాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. 200 యూనిట్ల లోపు కరెంటు వినియోగించే వారు వరంగల్ జిల్లాలో 2లక్షల 26వేల 902 కనెక్షన్లు ఉండగా హనుమకొండ జిల్లాలో 2లక్షల 63వేల 238, జనగామ జిల్లాలో 1లక్షల 31 వేల 249 , భూపాలపల్లి, ములుగు జిల్లాలో 1లక్ష 36వేల 071, మహబూబాబాద్ జిల్లాలో 1లక్ష 59 వేల 198 కనెక్షన్లు ఉన్నాయని అ ధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఎన్పిడిసిఎల్ పరిధిలో 100 యూనిట్లు లోపు ఎస్సీలు, ఎస్టీ వారికి ప్రభుత్వం ఉచితంగా కరెంటు సరఫరా చేస్తోంది. వీరితో పాటు నాయి బ్రహ్మణులు , ధోబీ ఘాట్‌లకు సైతం అందిస్తున్నారు. తాజాగా విద్యుత్ శాఖ వినియోగదారుల నుంచి రేషన్ , ఆధార్ , మొబైల్ నెంబర్లు అనుసంధానంతో గృహ వినియోగదారులందరికి 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇవ్వడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న వారితో పాటు మిగిలిన వారు కూడా వారి రేషన్, ఆధార్ , మొబైల్ వివరాలను మీటర్ రిడింగ్ తీసే సమయంలో నమోదు చేసుకోవాలని విద్యుత్ అధికారులు తెలుపుతున్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం దరఖాస్తులు చేసుకు న్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది వినియోగదారుల నుంచి వివరాల సేకరణను ప్రారంభించారు. ప్రతి నెలా జిల్లాలో 1వ తేది నుంచి 15 వరకు మొబైల్ విద్యుత్ బిల్డింగ్ ప్రక్రియ కొనసాగుతుంది. గృహ జ్యోతి పథకం ద్వారానెలకు 200 యూనిట్లు ఉచితంగా పొందేందుకు బిల్లు చెల్లించే వ్యక్తికి అహార భద్రత కార్డు, ఆధార్ కార్డు , మొబైల్ లింక్ విద్యుత్ మీటర్ సర్వీస్ నంబర్‌కు అనుసంధానం చేసే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించారు.

### ఏడాదికి ఆరు సిలిండర్లు...

రూ. 500 గ్యాస్ సిలిండర్ కోసం డెలివరి బాయ్ ద్వారా వివరాలు సేకరించి లబ్దిదా రులను ఎంపిక చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. కేవైసీ తరహాలో లబ్దిదారుల వివరాలతో పాటు ఆధార్, రేషన్ కార్డు నంబర్లను తీసుకుంటారు. వారి ఆర్థిక స్థోమతను అంచనా వేసేందుకు కుటుంబ వివరాలను కూడా తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఒక కుటుంబానికి ఏడాదికి 6 రూ. 500 గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు సమాచారం.

# గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను విచ్ఛిన్నం చేసింది




**రెవెన్యూ సిబ్బంది కాళ్లు కట్టేసి వారి పనులను చేయించుకున్నారు**

**ప్రజా ప్రభుత్వం వచ్చింది... మంచి రోజులు వచ్చాయి**

**రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి**

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 11, మేజర్ న్యూస్: గత ప్రభుత్వంలో వీఆర్వో, వీఆర్ఏలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి అన్నారు. హనుమకొండలోని కేఎల్ఎన్ రెడ్డి ఫంక్షన్ హాల్లో ఆదివారం తెలంగాణ తహశీల్దార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో రెవిన్యూ అధికారులు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వీఆర్ఏ, వీఆర్వోలు రెవిన్యూ శాఖకు రెండు కండ్లు లాంటివి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి గ్రామానికి రెవిన్యూ అధికారి ఉండాలనే దిశగా సీఎం రేవంత్ రెడ్డి చొరవ చూపడం సంతోషకరమని లచ్చిరెడ్డి అన్నారు.గత ప్రభుత్వంలో నాయకులు రెవెన్యూ ఉద్యోగుల కాళ్లు కట్టేసి వారి సొంత పనులు చేయించుకున్నారని ఆరోపించారు.రెవెన్యూ వ్యవస్థకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు.

# తాడిచెర్లలో తీవ్ర విషాదం

## పెన్ జేరువులో పడి ఇద్దరు బాలురు మృతి

మల్హర్ రావు, 11 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లో అన్నదమ్ములైన ఇద్దరు పిల్లలు పెంజెరువు లో మునిగి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది .స్థానికుల కథనం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం సమయంలో మేకలను మేత కోసం తోలుకొని ఇంటి నుండి వెళ్లిన బొంతల రాజు ఇద్దరు కుమారులు బొంతల అరుణ్ కుమార్ (12), బొంతల కార్తీక్ (9) సాయంత్రం సమయంలో మేకలు మాత్రమే ఇంటికి రావడంతో ఆందోళన చెందిన పిల్లల తల్లిదండ్రులు, వారిని వెతుక్కుంటూ వెళ్లగా చెరువు గట్టుమీద చెప్పులు కనిపించడంతో అనుమానం వచ్చిన స్థానికులు చెరువులో గాలించగా ఇద్దరు పిల్లల మృతదేహాలు బయటపడ్డాయి.

తమకు కడుపు కోత మిగలడం తో తల్లిదండ్రుల ఆర్తనాదాలు గుండెలు పగిలేలా రోదిస్తున్న తీరు పలువురిని కలిసి వేశాయి.తల్లిదండ్రులను ఓదార్చడం ఎవరి వల్ల కాలేదు. సంఘటన స్థలానికి చేరుకున్న శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు, మండల ఎంపీపీ చింతలపల్లి మలహార్ రావు తల్లిదండ్రులను ఓదార్చారు. సంఘటన స్థలాన్ని సందర్శించిన కాటారం సిఐ నాగార్జున రావు, కొయ్యూర్ ఏ ఎస్ ఐ కుమారస్వామి, కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదే హాలను మహాదేవపూర్ ఆసుపత్రికి తరలించారు.



# మేడారం భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు

**భక్తులతో కిటకిటలాడుతున్న మేడారం**

**జిల్లా ఎస్పీ శబరిష్**



తాడువాయి ఫిబ్రవరి 11 మెజర్ న్యూస్ సూర్య : మేడారం జాతరకు వచ్చే భక్తులకు ట్రాఫిక్కు ఇబ్బందులు లేకుండా పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ శబరీష్ అన్నారు. ఆదివారం ఆయన ట్రాఫిక్ ప్రధాన కూడల్లను స్వయంగా పరిశీలించారు. మహా జాతర సమీపిస్తున్న తరుణంలో వనదేవతలకు మొక్కులు చెల్లించేందుకు వివిధ రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తున్నారు. అమ్మవా ర్లకు మొక్కులు చెల్లించడం కోసం శనివారం మధ్యాహ్నం నుండే భక్తులు మేడారంకు పోటెత్తాగా ద్విచక్ర వాహనాల ద్వారా నిరంతరం గస్తీ నిర్వహిస్తూ వాహనాలను పక్కా ప్రణాళికతో నిర్ణీత పార్కింగ్ ప్రదేశాలకు మళ్లించారు. వాహనాల రాకను డ్రోన్ కెమెరాల ద్వారా అంచనా వేస్తూ పకడ్బందీగా వాహనాలను అన్ని ప్రధాన కూడళ్ల వద్ద భక్తులకు అసౌకర్యం కలగకుండా పోలీస్ వెంటనే వాహనాలను పార్కింగ్ ప్రదేశాలకు తరలిస్తూ ఎక్కడ ట్రాఫిక్ జామ్ కాకుండా పోలీసులు విధులు నిర్వహించారు.

# యువతలో క్రిడానైపుణ్యం పెంపొందాలి



దేవరుప్పుల ఫిబ్రవరి 11 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కోలుకోండ గ్రామంలోని బుల్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో ఫైనల్ మ్యాచ్ ను టాస్ వేసి ప్రారంభించిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలతో శారీరక దారుఢ్యం పెంపొందుతుందని మానసి కోల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయని గ్రామీణ ప్రాంతాలలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తున్న బుల్స్ యూత్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్, దావెర అనిల్, ఉప్పుల ప్రకాష్, ఉమేష్, ప్రదీప్, శ్రీకాంత్, నిఖిల్, నాగరాజు, ప్రవీన్, అజయ్, సురేష్ బుల్స్ యూత్ సభ్యులు క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధికి

# కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట..!

## సంత్ సేవాలాల్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

## చీమలబాయి తండా గ్రామంలో శ్రీ సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

## ముఖ్య అతిథి ఝాన్సీ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికిన తండావాసులు

పాలకుర్తి, ఫిబ్రవరి 11 (మేజర్ న్యూస్ సూర్య ): పాలకుర్తి మండలంలోని చీమలబాయి తండా గ్రామంలో శ్రీ సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జీ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఝాన్సీ రెడ్డి కి తండా వాసులు ఘనంగా స్వాగతం పలికారు. సంత్ సేవాలాల్ విగ్రహ ప్రతిష్టపన, గిరిజన సోదరిమణులతో ఝాన్సీ కలిసి ఆడి పాడారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గిరిజన ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ అని కొనియాడారు, గిరిజనుల అభివృద్ధి కి పెద్ద పీట వెయ్యాలనే ఆలోచనలో ప్రభుత్వం చూస్తుందని అన్నారు. ఆహ్వానించినదుకు గ్రామ ప్రజలకు ప్రత్యక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,అడ్డూరి రవీందర్ రావు, మాజీ



మార్కెట్ చైర్మన్ రాఘవరావు, రమణ రెడ్డి, మాజీ ఎంపీపీలు యాక సోమయ్య, శ్రీనివాస్, భార్గవ్, జలగం కుమార్, భాస్కర్, కిషన్ నాయక్, బికోజు, గిరిజన సోదర సోదరీమణులు, పార్టీ ముఖ్యనాయకులు, అనుబంధ సంఘ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.





# వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

# ఘనంగా నిర్వహించిన ఆర్యవైశ్యులు

తొర్రూర్ ప్రతినిధి. ఫిబ్రవరి 11 మేజర్ న్యూస్ (సూర్య ): తొర్రూర్ పట్టణంలోని శివాలయంలో కల వాసవి మాత దేవాలయంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారి కి పూజా హోమం భక్తులు ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమాన్ని పట్టణంలోని ఆర్యవైశ్యులు 101 ఏ రీజన్ చైర్మన్ పొద్దుటూరు గౌరీ శంకర్ రామ ఉపేందర్ సామా రామ్మూర్తి వాసవి క్లబ్ అధ్యక్షులు బిజ్జాల. అనిల్ కుమార్ కార్యదర్శి చౌడవరం రాము చిదిరాల . రవి రేగూరి శ్రీనివాస్ రేగూరి. నరసయ్య మరియు కార్యవర్గ సభ్యులు పట్టణ ఆర్యవైశ్య సోదరీ సోదరీమణులు అందరూ అమ్మవారిని ఘనంగా పసుపు కుంకుమలతో పూజించి భక్తులకు వాసవి మాత ప్రసాదం అందించడం జరిగినది.




# ట్రాఫిక్ పోలీసులను నియమించాలి

## బీఎస్పీ మహా ముత్తరం మండల అధ్యక్షులు రామగిరి రాజు



మహా ముత్తారం ఫిబ్రవరి 11 మేజర్ న్యూస్ సూర్య: మేడారం మహా జాతర సమీపిస్తున్న కొద్దీ కాటారం వైపు నుంచి ప్రతి రోజు వేలాది ప్రవేట్ వేహికిల్స్ దుసుకువస్తునాయని వాహనాలకు అడ్డు అదుపు లేకుండా పోతోందని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) మహా ముత్తరా మండల అధ్యక్షులు రామగిరి రాజు అన్నారు ప్రజలు రోడ్డు దాటాలంటే జంకుతున్నారు ప్రమాదాలు సంభవిస్తూ ఉండడం బాధాకరమన్నారు ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకొని జంక్షన్లు, ప్రమాదకర మూల మలుపుల వద్ద ట్రాఫిక్ పోలీసులను నియమిస్తే ప్రమాదాలను నివారించ వచ్చాన్నారు యమన్ పల్లి,పెగడపల్లి, బోర్ల గూడెం,సింగారం,వంటి ప్రాంతాలలో సైన్ బోర్డులను ఏర్పాటు చేస్తే వాహనదారుల స్పీడ్ తగ్గించ వచ్చాన్నారు తక్షణమే చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన కోరారు

## ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో

## మున్సిపల్ కార్మికులకు దుప్పట్ల పంపిణీ



మహబూబాబాద్,టౌన్ ఫిబ్రవరి 11,మేజర్ న్యూస్ (సూర్య): పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో ఆదివారం ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో మున్సిపల్ కార్మికులకు దుప్పట్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బోనగిరి గంగాధర్, ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాలబిందెల మల్లయ్య,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఒకే రోజు జరువుకోవాలి

## సేవాలాల్ సేన



మహబూబాబాద్,టౌన్ ఫిబ్రవరి 11,మేజర్ న్యూస్ (సూర్య): పట్టణంలోని కూరగాయల మోడల్ మార్కెట్ లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు గుగులోత్ నందులాల్ నాయక్ మాట్లాడుతూ.సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి ఒకే రోజు జరుపుకోవాలని,ఫిబ్రవరి 15వ తేదీన మండలంలోని అన్ని తండాలలో హర్ ఘర్ భోగ్ బండారో నిర్వహించాలని,జిల్లాలోని రాజకీయ నాయకులు రాజకీయాలకు అతీతంగా జయంతి ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని, జిల్లాలోని అన్ని బంజారా ఉపాధ్యాయులు ఇతరత్రా శాఖలో పని చేసే ఉద్యోగస్తులు అందరూ స్వచ్ఛందంగా సెలవు తీసుకుని జయంతి ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి బాదావత్ రాంబాబు నాయక్, సేవాలాల్ మహిళా సేన జిల్లా అధ్యక్షురాలు భూక్యా స్రవంతి మోహన్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షురాలు బానోత్ పూజ బాఇ, కేసముద్రం మండల అధ్యక్షులు భానోత్ నరేందర్ నాయక్, పట్టణ కార్యదర్శి గుగులోత్ మాలు నాయక్, జిల్లా కార్యదర్శి బానోత్ రెడ్యా నాయక్,ఆరోవార్డు అధ్యక్షులు బోడ సుమన్ నాయక్ భూక్య మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐ మల్లయ్యకు ఆత్మీయ సన్మానం

**శాలువాతో ఘనంగా సన్మానించిన నారగోని స్వప్న మురళి గౌడ్**




ఖిలా వరంగల్, ఫిబ్రవరి 11, సూర్య న్యూస్: వరంగల్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో సీఐగా బాధ్యతలను స్వీకరించిన పి మల్లయ్యను అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మశాఖ మంత్రి కొండా సురేఖ మురళీల సూచన మేరకు వరంగల్ నగర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న మురళి గౌడ్ లు ఆదివారం తన చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్



దేవరుప్పుల ఫిబ్రవరి 11 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని చౌడూరు గ్రామానికి చెందిన అనంతోజు రాజయ్య ఇటీవల ద్విచక్ర వాహనం ప్రమాదంలో గాయపడిగా అతడిని, గ్రామానికి చెందిన భాషిపాక ఐలయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాలను వేరు వేరుగా పరామర్శించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి గౌడ్. ఈ కార్యక్రమంలో వారి వెంట దేవరపుల మండల యూత్ అధ్యక్షులు ఉప్పుల అనిల్ కుమార్ చౌడూరు గ్రామ పార్టీ అధ్యక్షులు అనంతోజు రమణాచారి ఇనుముల బిక్షపతి శీను పరశురాములు సోమయ్య ఉప్పుల ప్రకాష్ చింత నిఖిల్ కొంగరీ ఉమేష్ చింత శ్రీకాంత్ భాషిపాక సోమయ్య మల్లయ్య మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళంలోని ఆరు క్వింటాళ్ల మిర్చి చోరీ



చిట్యాల, ఫిబ్రవరి 11 మేజర్ న్యూస్: మండలంలోని కైలాపూర్ గ్రామ శివారులో కళ్ళంలో ఆరబెట్టిన ఆరు క్వింటాళ్లు మిరపకాయ చోరీకి గురైనట్లు బాధిత రైతులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కైలాపూర్ గ్రామానికి చెందిన బూర్గుల రాయకోమురు, బోయిని సమ్మయ్య ఇరువురు రైతులు వారు పండించిన మిర్చి పంటను తమ పంట చేను వద్ద ఆర పోసుకున్నారు. రోజు తమ పంట చేను వద్ద తాలూకాయలు ఏరుతూ ఎండిన మిర్చిని కుప్ప పోసుకున్నారు. దీని ఆసరగా చేసుకొని గుర్తు తెలియని వ్యక్తులు కళ్ళంల్లో నిలువ చేసిన బూర్గుల రాయకుమురు మిర్చి కళ్ళంలో 4 క్వింటాళ్లు, బోయిని సమ్మయ్య మిర్చి కళ్ళంలో 2 క్వింటాళ్ల మిర్చి చోరీకి గురైనట్లు బాధితులు ఆదివారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



### ఓం సార్ మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలు బేష్

### ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించిన ఝాన్సీరెడ్డి

పాలకుర్తి, పిబ్రవరి 11 (మేజర్ న్యూస్ సూర్య ): ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఓం సార్ మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలు బేష్ అని పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జీ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఓం సార్ హాస్పటల్లో ఉచిత మెడికల్ క్యాంప్ ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి ప్రాంతంలో ఓం సార్ హాస్పిటల్ వైద్యులు ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన వైద్యురాలు అపర్ణ, కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,బైరు భార్గవ్, అడ్డురి రవీందర్ రావు,మాజీ మార్కెట్ చైర్మన్ రాఘవరావు,రమణ రెడ్డి,మాజీ ఎంపీపీలు యాక సోమయ్య,శ్రీనివాస్,భార్గవ్,జలగం కుమార్, నాగయ్య, భాస్కర్, పార్టీ ముఖ్య నాయకులు,అనుబంధ సంఘ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు

మలహర్ రావు 11, మేజర్ న్యూస్ సూర్య,: మండల కేంద్రమైన తాడిచెర్ల లో ఇందారపు రమాదేవి సమ్మయ్య కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు వారి వెంట వడ్లాల శ్రీను, ఇందారపు ప్రభాకర్, సమ్మయ్య ఆకుల శ్రీను, కుంట సదానందం, ఆర్ని రాజాబాపు, తాండ్ర సమ్మయ్య, ఆకాష్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గురుకులాల ప్రవేశ పరీక్ష



చిట్యాల, ఫిబ్రవరి 11 మేజర్ న్యూస్: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఆది వారం జిల్లాలో ప్రశాంతంగా జరిగినట్లు డిసిఓ గోల్కొండ బిక్షపతి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకుల విద్యాలయంలో ఐదో తరగతి ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కోసం జిల్లా వ్యాప్తంగా 2294 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారని డిసిఓ తెలిపారు. జిల్లాలోని చిట్యాల మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, మాడల్ స్కూల్, మహాత్మ జ్యోతిరావు పూలే మొగుళ్లపల్లి, ట్రైబల్ వెల్ఫేర్ బాలుర గురుకుల కాటారం, ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల కాటారం, మోడల్ స్కూల్ ఘనపూర్, గంగారం మోడల్ స్కూల్లో పరీక్ష కేంద్రాలలో ఆదివార నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 2071 మంది విద్యార్థులు హాజరైనట్లు 223 మంది విద్యార్థులు హాజరు కాలేదని జిల్లా సమన్వయ అధికారి గోల్కొండ బిక్షపతి చెప్పారు.

# మేడారం జాతర పూర్తయ్యే వరకు ఇసుక లారీలను నియంత్రించాలి

### మేడారం మహాజాతరకు వచ్చే భక్తులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదు

### బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్



ములుగు, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 11 (మేజర్ న్యూస్): కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారు దేవతలు కోట్లాదిమంది భక్తుల ఇలవెల్ప మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర సమీపిస్తున్నాప్పటికి ఇసుక లారీలను నియంత్రించడంలో అటు ప్రభుత్వం, ఇటు అధికారులు విఫలమవుతున్నారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్ ఆరోపించారు. ఆదివారం జాతరకు తరలివచ్చిన భక్తులు తిరుగు ప్రయాణంలో ట్రాఫిక్ జామ్ తోతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ములుగు - మల్లంపల్లి మధ్యలో జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతుండగా ఇసుక లారీ కల్వర్టు సమీపంలో ఇరుక్కుపోవడంతో భారీగా ట్రాఫిక్ జాం జరిగిందని, దీంతో పోలీసులు ములుగు నుండి గణపురం, పరకాల మీదుగా డైవర్షన్ చేశారన్నారు. ములుగు నుంచి పరకాల, గూడెప్పాడ్ ద్వారా డైవర్ట్ చేయడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక లారీల వలన జాతీయ రహదారులపై వాహనాలు ప్రమాదాలకు గురైతున్నారుని అన్నారు. ట్రాఫిక్ భారీగా ఉన్న సందర్భంలో సైతం ఇసుక లారీలను కట్టడి చేయకుండా తాత్సారం చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. భారీ ఎత్తున ఆదివారం భక్తులు తరలివచ్చారని, ఆ విషయం తెలిసి కూడా ఇసుక లారీలకు ఎందుకు అనుమతులు ఇచ్చారని అధికారులను ఆయన ప్రశ్నించారు. మేడారం జాతర నిర్వహణ పూర్తిఅయిపోయే వరకు ఇసుక లారీల రవాణాను ను నిలిపివేయాలని నగరపు రమేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.